# రైతులకు అన్ని విధాలా అండగా ఉంటాం

▸ రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి | 2




# ప్రజాప్రశ్న


తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

శుక్రవారం 24 నవంబర్ 2023 పేజీలు : 6





## 2024 ఎన్నికల్లో... | 2

# జగన్ ఓటమి ఖాయం

- ▸ వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే
- ▸ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సంక్షేమం అభివృద్ధి
- ▸ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- ▸ తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాలెంలో మాజీ మంత్రి పర్యటనకు విశేష స్పందన
- ▸ కోలాటం ప్రదర్శనతో స్వాగతం పలికిన వెంకన్నపాలెం వాసులు



రానున్న ఎన్నికల్లో ఓటమి పాలై ముఖ్యమంత్రి జగన్ ఇంటికి పోవ డం ఖాయమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గురువారం వారు బాబు ష్యూరిటీ - భవి ష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజలంతా ఎన్నికలు ఎప్పుడొచ్చినా జగన్ని ఓడించి తీరాలన్న కసితో ఉన్నారన్నారు. పైకి ఎన్ని గొప్పలు చెప్పినా అన్ని వ్యవస్థలు నాశనం కావడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డా రన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని సాగించే పాలన చివరి వరకూ కొనసాగదన్నారు. జనసేన, టీడీపీ కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పనిచే స్తున్నారని, దీనిని కొనసాగించాలన్నారు.రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు మితిమీరిపో యాయని వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారాన్ని దక్కించుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే నారా లోకేశ్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరారు. వైసీపీ అధికారంలోకి రాగానే బీసీలు, దళితులపై దాడులు, హత్యలు జరుగుతున్నా సీఎం జగన్ మిన్నకుండటం ఏమిటని ప్రశ్నించారు. జగన్ పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. టీడీపీ అధికారంలోని రాగానే మ్యానిఫెస్టోలోని అన్ని పథకాలను ప్రజలకు అంది స్తామన్నారు

చిట్టమూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)



# భయం గుప్పెట్లో ప్రాణాలు !

- ▸ అడుగడుగున నిర్లక్ష్యం..నిర్లక్ష్యం
- ▸ ప్రాణాలతో చెలగాటమాడుతున్న విద్యుత్ శాఖ అధికారులు
- ▸ ఇళ్లపైనే ప్రమాదకరంగా విద్యుత్ తీగలు..!
- ▸ భయభ్రాంతులకు గురవుతున్న గిరిజన కుటుంబాలు
- ▸ ప్రాణాలు పోతే పట్టించుకుంటారా..?.గిరిజనుల గోడు

**గిరిజనుల గోడు.. పట్టించుకోరా**

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గత కొంతకాలంగా విద్యుత్ స్తంభం వాలిపోవడంతో విద్యుత్ తీగలు క్రిందకి వేలాడుతుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో నన్న భయంతోనంలో గిరిజన కుటుంబాలు బిక్కుబిక్కుమంటున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఆ విద్యుత్ స్తంభం ఇంకా వాలిపోయి విద్యుత్ తీగలు ఇళ్లపై, గిరిజనులపై పడి ఘోరమైన ప్రాణనష్టం జరిగే అవకాశం లేకపోలేదని గిరిజన కుటుంబాలు లబోదిబోమంటున్నారు. గత ఆరు నెలలు పైగా విద్యుత్ స్తంభంకు మరమ్మత్తులు చేసి విద్యుత్ తీగల వేలాడకుండా నివారించి గిరిజనులను

మిగతా 2 లో..

## భయం గుప్పెట్లో ప్రాణాలు!

**మొదటిపేజీ తరువాయి :** కాపాడాలని అనేక పర్యాయాలు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన గిరిజనుల ప్రాణాలు వారికి లెక్కలేని విధంగా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే తిరుపతి జిల్లా ఓజిలి మండలం కురుగొండ గ్రామపంచాయతీలోని గిరిజన కాలనీలో ఈ సంఘటన చోటు చేసుకుంది. బాధితులు దాసర జయమ్మ ఆవేదన మేరకు గత ఆరు నెలలుగా తాము కిందకు వాలిపోయి ఉన్న విద్యుత్ స్తంభమును సరిచేసి ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్తు వైర్ల భార్య నుంచి తమను కాపాడాలని విద్యుత్ శాఖ అధికారులను ఎంత వేడుకున్నా వారు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదలే వర్షాకాలం ఆ విద్యుత్ స్తంభం ఇంకా మరికాస్త కిందకు వాళితే ఇళ్లపై పడి తమ ప్రాణాలను బలిగొంటుందని అధికారుల ముందు గగ్గోలు పెట్టిన స్పందించకపోవడం తమ పట్ల వారు వ్యవహరిస్తున్న తీరుపై ఆమె అసతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆ విద్యుత్ స్తంభంకు మరమ్మతులు చేసి తమ ప్రాణాలు కాపాడండి మహా ప్రభువు అంటూ అధికారులను వేడుకుంటున్నారు. ఏది ఏమైనా ఎంతో కాలం నుంచి వాలిపోయిన విద్యుత్ స్తంభం, కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రమాద భరితంగా ఉన్న అధికారులు స్పందించి పోవడం గిరిజనుల పట్ల వారు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు దారితీస్తుంది.

## తొమ్మిదో వార్డు సచివాలయంలో చోరీ




**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** పట్టణంలోని ఎస్ డి కె నగర్ లోని 9వ వార్డు సచివాలయంలో చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది. సచివాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్ మరియు ఎడ్యుకేషన్ సెక్రెటరీ మునీంద్ర మాట్లాడుతూ యధావిధిగా విధులు నిర్వహించుకుని వెళ్లడం జరిగిందని బుధవారం సచివాలయం కార్యాలయానికి సెక్రటరీ రావడంతో సచివాలయం తాళాలు పగలగొట్టి ఉండడం గమనించడం జరిగిందని సచివాలయంలో తనిఖీలు నిర్వహించగా సచివాలయంలోని కంప్యూటర్లు , లాప్టాప్ ఇతర వైరింగ్ సామాన్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు గుర్తించి విషయం మున్సిపల్ అధికారులుకు తెలియజేయడంతో సంఘటనా స్థలాన్ని కమిషనర్ పరిశీలించి మహిళ పోలీస్ ద్వారా టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అయన తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో (ప్రతినిధి ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి మండలంలోని, కాశి పెంట్ల గ్రామానికి చెందిన మోహన్, రేఖ ల వివాహానికి హాజరైన చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కార్యకర్తలతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయం : సోమిరెడ్డి





**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయని బనగానపల్లె మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృ ద్ధిని విస్మరించిన వైకాపా పార్టీని రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటు న్నారని ఆయన మండిపడ్డారు. గురువారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్ర మంలో హాజరయ్యారు. ఈ సందర్భంగాతోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాళెంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసీపీ వైఫల్యాలను గుర్తు చే స్తూ అవగాహన కల్పించారు. సంక్షేమం, అభివృద్ధిని ము ఖ్యమంత్రి జగన్ విస్మరించాడన్నారు. వైసీపీ పాలన వచ్చి ఐదేళ్లు ముగుస్తున్నా రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీలను గ్రామస్తులకు వివరించిన సోమిరెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారాన్ని దక్కించుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే నారా లోకేశ్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరారు. వైసీపీ అధికారంలోకి రాగానే బీసీలు, దళితులపై దాడులు, హత్యలు జరుగుతున్నా సీఎం జగన్ మిన్నకుండటం ఏమిటని ప్రశ్నించారు. జగన్ పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. టీడీపీ అధికారంలోని రాగానే మ్యానిఫెస్టోలోని అన్ని పథకాలను ప్రజలకు అంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తగుంట దళితవాడపై కక్ష సాధిస్తున్న అధికారులు రాజకీయ నాయకులు



**చిట్టమూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం చిట్టమూరు మండల పరిధిలో కొత్తగుంట దళితవాడను అధికారులు కన్నీటితో చూసిన పాపాలు పోలేదు అంత పాపాని కి ఒడిగట్టిందా కొత్తగుంట దళితవాడ మండల పరిధిలో కిలోమీటర్ దూరంలో ఉన్న కొత్తగుంటేనే పరిశీలించి దళితులకు న్యాయం చేయని అధికారులు తీర ప్రాంతాలకు వెళ్లి న్యాయం ఎలా చేస్తారని ప్రజల్లో గుసగుసలు కొత్తగుంట ఆరూరు కి వెళ్లే రహదారిని చూడండి సార్ ఎలాంటి ఆక్రములకు గురి అయిందో చూడండి సిమెంట్ రోడ్డు చేసినారు కానీ రోడ్డుకి ఇరువైపులా కాలువ లేనందువల్ల రోడ్డుపై నీళ్ళు నిలిచి సముద్రంలో మారుతుంది రోడ్డుకి ఇరువైపులా ఆక్రమించినందువల్ల వర్షపు నీరు డ్రైనేజీ నీళ్లు రోడ్డుమీద నిలిచి వాహనాలు బరిలు గొర్రెలు ఆ నీలు మీద పోతున్నాయి వృద్ధులు చిన్నపిల్లలు వెళ్లాలంటే ఎక్కడ కాలు చారి పడిపోతామొ ప్రాణాలు పోతాయో అని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని పోవాల్సిన పరిస్థితి ఈరోజు కొత్తగుంట దళిత వాడికి ఏర్పడిందిఅధికారుల నిర్లక్ష్యంతో రాజకీయ బలబలాలతో కొత్తగుంట దళితవాడ ఒక శాపం లా మారింది వాన కురిస్తే వృద్ధులు చిన్నపిల్లలు జారి పడిపోయే పరిస్థితి ఏర్పడుతుంది ఏ అధికారి వచ్చి న్యాయం పాపాన పోలేదు నాయకుడు వచ్చి మురికి నీళ్లలో ఈదుకుని వచ్చి అయినా ఓటు మాకు ఎయ్యండి మాకేయండి అంటునరూ కానీ అర్జునవాడకు వాళ్ళకి సంబంధించిన ఏ ఒక్క పని కూడా చేసిన పాపాన పోలేదు కొత్తగుంట హరిజనులు అయినటువంటి మేము దీన స్థితిలో ప్రాణాలు కోల్పోయే ఉన్నాం అయ్యా మమ్మల్ని కుబేరుని చేయవద్దు ఇ మురికి నీళ్లలో నుంచి ప్రాణ భయం లేకుండా నడిచి వెళ్లడానికి రోడ్డుకు విలువైపులా ఆక్రమణలు తొలగించి సిమెంట్ రోడ్డుకి ఇరువైపుల డ్రైనేజ్ కాలవలు చేయించి హరిజన కులానికి చెందిన వారమై న మాకు ప్రాణ భయం లటేకుండా ప్రాణ రక్షణ కల్పించండి. కొత్తగుంట గ్రామానికి చెందిన దళితుల మైనటువంటి మాకు ఈ ఆక్రమణదారుల చేతిలో నుంచి ఈ డెంగు మలేరియా వ్యాధుల భారీ నుంచి మాకు విముక్తి కలిగించయ్యా అని వేడుకుంటున్న చిట్టమూరు పంచాయతీ కొత్తగుంట హరిజనులు కోరుకుంటున్నారు.

# రైతులకు అన్ని విధాలా అండగా ఉంటాం : కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రాష్ట్రంలోని కరువు మరియు కాలానుగుణ పరిస్థితులను సమీక్షించేందుకు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ. రాష్ట్రంలో ఇప్పటికే 7 జిల్లాలోని 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం రైతు పక్షపాతిగావైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న నేపథ్యంలో రైతులకు అన్ని విదాలుగా అండగా ఉంటామని, రైతులు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన పనిలేదని, పంట నష్టపోయిన రైతులను అన్ని విదాలుగా ఆదుకోవడం జరుగుతుంది ఆయన భరోసా ఇచ్చారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందు అవసరమైన సాయం కోసం కేంద్రానికి నివేదిక సమర్పించనున్న ప్రభుత్వం కరువు మండలాల్లో జరిగిన పంటనష్టాన్ని అంచనా వేసేందుకు ఇప్పటికే క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు. నేటితో పూర్తి కానున్న పంట నష్ట అంచనా సోషల్ ఆడిట్ కై ఈ నెల 29 న గ్రామ సచివాలయాల్లో పంట నష్టపోయిన జాబితాలను ఉంచేందుకు సిద్ధం అవుతున్న అధికారులుడిశంబరు 1 కల్లా పంట నష్టపోయిన రైతుల తుది



జాబితా సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. వ్యవసాయ శాఖ, ఈ - క్రాప్ విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తూ రైతులకు పారదర్శకంగా సేవలు అందిస్తూ ప్రతిష్టాత్మకమైన 'స్కోచ్ అవార్డు' అందుకున్నందుకు వ్యవసాయ శాఖ అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కమిషనర్ హరికిరణ్ ఉద్యానవన శాఖ కమిషనర్ ఎస్ శ్రీధర్ తో పాటు వ్యవసాయ అనుబంధ శాఖలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శుక్రవారం 24 నవంబర్ 2023

# జగనన్న పాలన దేశానికే... ఆదర్శం






- భావితరాలకు బాటసారి జగన్ మోహన్ రెడ్డి
- మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి
- వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన దేశానికి ఆదర్శమని బడుగ న బలహీన వర్గాల అభ్యున్నతకి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలనిఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో గడపగడపకు సగర్వంగా ప్రతి ఇంటికి వెళ్ళగలుగుతున్నామని మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఇళ్ళ ముంగిటికే పాలన తీసుకువచ్చారని వారు అన్నారు. గురువారం వైకాపా యువ నాయకులు బట్ట పృథ్వి కృష్ణ యాదవ్, సర్పంచ్ ప్రభాకర్ రాజు, ఆధ్వర్యంలో ఓజిలి మండలం లోని వెంకటరెడ్డి పాళెం సచివాలయంలో జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. వారి సర్పంచ్ ప్రభాకర్ రాజు పూలమాలలు వేసి శాలువాతో ఘనం గా సన్మానించారు.ఆనంతరం వారు శిలాఫలకాన్ని ఆవిష్కరించి జెండాను ఎగురవేశారు. కర్ర పత్రాలను అందజేశారు. వారుమాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశం లోనే శిఖరాగ్రాన నిలిచిందని ఆయన తెలిపారు.లబ్దిదారుల అర్హతనే ప్రామాణికంగా తీసుకుని పార్టీలు రాజకీయాలు కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా,సర్పంచ్ ప్రభాకర్ రాజు,వైకాపా యువ నాయకులు బట్ట పృథ్వి కృష్ణ యాదవ్, ఈవో పీఆర్డీ మోహన్, పంచాయతీ కార్యదర్శి సిరజ్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారుచేయుత, చేదోడు, ఆసరా, రైతు భరోసా వంటి పథకాల అమలు ద్వారా పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతలలో జగనన్న అక్కచెల్లెమ్మలకు డ్వాక్రా రుణ న్ని మాఫీ చేసారని గుర్తు చేసారు.వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆయనకు అండగా నిలిచి ఆశీర్వదించి మరింత మంచి చేసేందుకు అవకాశం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా,సర్పంచ్ ప్రభాకర్ రాజు,వైకాపా యువ నాయకులు బట్ట పృథ్వి కృష్ణ యాదవ్, ఈవో పీఆర్డీ మోహన్, పంచాయతీ కార్యదర్శి సిరజ్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధే జగనన్న ధ్యేయం

- వైసీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి
- వైసిపి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా విద్య,ఆరోగ్యం, సంక్షేమ పథకాలతో పేదల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా ఇచ్చిన హామీలను అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతూ, బాధ్యతాయుతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని నాయుడుపేట మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,తిరుపతి జిల్లా వైసీపీ కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్ లు అన్నారు. గురువారం నాయుడుపేట మండలం పుదూరు సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలను అక్కున చేర్చుకుని వారి అభ్యున్నతికి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు.బడుగు, బలహీన వర్గాలను ఓటుబ్యాంకు రాజకీయాలకు పరిమితం చేసిన చంద్రబాబు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడుగు,బలహీన వర్గాలను విస్మరించారని విమర్శించారు.సామాజిక సాధికారతే ధ్యేయంగా అన్ని వర్గాలకు న్యాయం చేసి, రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా బడుగులకు అవకాశం కల్పించి,రెండేళ్ల కోవిడ్ సంక్షోభాన్ని అధిగమించి, ఆర్థికంగా,ఆరోగ్యంగా భద్రతను,నమ్మకాన్ని కల్పించి మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.నాడు%--% నేడుతో విద్యారంగంలో,సురక్ష ద్వారా వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి 96 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తూ,అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి పార్టీలకతీతంగా జగనన్న అమ్మ ఒడి,వసతి దీవెన,విద్యాదీవెన,వైఎస్సార్ రైతు భరోసా,సున్నావడ్డీ,ఉచిత పంటల బీమా,ఫించన్ కానుక, చేయూత,ఆసరా,నేతన్న నేస్తం, జగనన్న చేదోడు,కళ్యాణమస్తు, షాదీతోఫా,జగనన్న తోడు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదేనని వివరించారు. అంతకుముందు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి,పార్టీ జెండాను ఆవిష్కరించి,గడప గడపకు వెళ్లి,ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు.2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పుదూరు సర్పంచ్ సుమతి, వైస్ సర్పంచ్ పిల్లాసి మణి, వైసిపి నాయకులు ఓసూరు అల్లెయ్య, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## కుమారుడు కనిపించడం లేదని తల్లి ఫిర్యాదు



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం వాసిలి గ్రామానికి చెందిన కోలా. పెంచల్ ప్రతాప్ అనే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థి రెండు రోజుల నుండి కనిపించడం లేదని తల్లి మంజుల ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.. ఈ విషయమై తల్లి మంజుల ఆవేదనతో తెలియపరుస్తూ తమ ఇద్దరు కుమారులలో పెద్దవాడైన ప్రతాప్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుకుంటున్నాడని మంగళవారం ఉదయం కాలేజీ నుండి బయటికి వచ్చి కనిపించకుండా వెళ్ళిపోయాడని అప్పటినుండి బంధువులకు తెలిసిన వారికి అందరిని అడిగి ఆచూకీ తెలియకపోవడంతో ప్రతాప్ ఆచూకీ కోసం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తల్లి మంజుల తెలిపింది.. తన బిడ్డ ఆచూకీ తెలిసినవారు 8019782215 ఈ నెంబర్ కు ఫోన్ చేయవలసిందిగా ప్రతాప్ తల్లి మంజుల ఆవేదనతో వేడుకుంది.

## టీడీపీ నాయకులతో కలిసి వార్డులో పర్యటించిన బొజ్జల రిషిత రెడ్డి

- ముస్లిం మైనారిటీ ల అభివృద్ధికి మా కుటుంబం ఎపుడూ కట్టుబడి ఉంటుంది, బొజ్జల రిషితా రెడ్డి



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గోపాలన్న మైనారిటీ ల అభివృద్ధి కి ఎంతో కృషి చేశారు అని బొజ్జల రిషిత రెడ్డి తెలిపారు.పట్టణము లో నీ 17 వ వార్డ్ నందు క్లస్టర్ ఇంచార్జి కంటా రమేష్,యూనిట్ ఇంచార్జి షఫీ, వినయ్, వార్డు అధ్యక్షులు చాన్ బాషా, డి వి నారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి తెలుగుదేశం పార్టీ వచ్చే 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించలని తెలిపారు. శ్రీకాళహస్తి లో అభివృద్ధి జరగా లంటే గోపాలన్న పాలన రావాలని తెలిపారు ప్రజలకు స్వేచ్ఛగా బ్రతకా లంటే తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని తెలిపారు.ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి సైకిల్ కి ఓటు వేసి సుధీర్ రెడ్డి ని గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



**తిరుపతి రూరల్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి రూరల్ మండలం మంగళం పంచాయతీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు వి.బాలాజీ ప్రసాద్ నూతన గృహప్రవేశానికి హాజరైన టీడీపీ చిత్తూరు పార్లమెంటరీ అద్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం తిరుపతి రూరల్ మండలం ఎస్వీ నగర్ గ్రామానికి చెందిన మురగ నూతన గృహప్రవేశానికి హాజరైన టీడీపీ చిత్తూరు పార్లమెంటరీ అద్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజాప్రశ్న
శుక్రవారం 24 నవంబర్ 2023





## వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి సీఎం కావాలని కాశీలో పూజలు నిర్వహించిన

▸▸ సుధీర్ కుమార్ రెడ్డి

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి కావాలని, కిలివేటి సంజీవయ్య సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించాలని కోరుతూ వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్తమాలెం సుధీర్ కుమార్ రెడ్డి పలువురు వైసిపి నేతలతో కలసి కాశీ విశ్వనాథని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీలోని విశ్వనాధుని ఆలయంలో విశిష్ట వైదిక పూజలు నిర్వహించిన వారు సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య హ్యాట్రిక్ సాధించాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధికి అందలం : పులపర్తి






- యువత భవిష్యత్తు కోసం చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలి
- అన్ని వర్గలకు టీడిపి సమాన అవకాశాల కల్పన
- సహజ వనరుల రక్షణతో చంద్రగిరిని కాపాడుకుందాం
- దొంగ ఓట్ల సృష్టికర్తకు పజ్రాస్వమ్య దెబ్బ రుచి చూపిద్దాం

పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి అందలం ఎక్కగలదని చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోనితిరుపతి రూరల్ మండలం, తిరుమల నగర్ పంచాయితీ కోళ్ల ఫామ్ మరియు మంగళం పంచాయతీ బిటిఆర్ పురంలో పులివర్తి నాని గురువారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" మరియు "బాబు ష్యరీరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి వచ్చిన పులివర్తి నానికి గజ మాలతో ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నాని కి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నాని ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ,సమస్యలు సేకరిస్తూ. తానున్ననంటూ భరోసా కల్పిస్తూ... ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు కోసం యువత భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు సమాన అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అరుదైన సహజ వనరులు చంద్రగిరి నియోజకవర్గంలో ఉన్నాయని,వాటిని దోపిడీ చేస్తున్న వైసిపి నాయకుల నుంచి చంద్రగిరి ని రక్షించుకునేందుకు అందరం కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దొంగ ఓట్ల సృష్టికర్త అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పడానికి సిద్ధ పడాలన్నరు.

### బాబు ష్యరీరిటితో ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు పరుగులు



మన అధినాయకుడు చంద్రబాబు ష్యరీరిటితో ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు పరుగులు పెడుతుందని నాని చెప్పారు. మహిళలకు కష్టలు తొలగించడంలో భాగంగా తరానికి మూడు సిలిండర్లను ఉచితంగా టిడిపి ఇవ్వడానికి పక్రటన చేసిందన్నారు. పాఠశాలకు వెళ్లే ప్రతి బిడ్డకు తల్లి అకౌంట్లో 15 వేల రూపాయలు వేయను న్నట్టు టిడిపి మినీ మేనిఫెస్టోలో ప్రకటించిందని గుర్తు చేశారు. 2024 ఎన్నికలలో జనసేన పార్టీతో కలిసి వైసిపిని ఓడించి మాన్యాలకు పంపుదామని ఇందుకోసం అందరూ కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ, జనసేన నాయకులు, మహిళలు, యువత, శ్టణులు పాల్గన్నరు.

## వైసీపీ పాలనతో రాష్ట్రం ఒక తరం నష్టపోయింది



- తెలుగు మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి
- ఏ సామాజిక వర్గాన్ని వదిలిపెట్టని సైకో పాలన
- మహిళల పొదుపును దిగమింగిన పభ్రుత్వం
- గోరంత ను కొండంతగా ప్రచారం చేసుకుంటున్న దుర్మార్గం
- యువత భవితను అంధకారంలోకి నెట్టిన అవినీతి పాలన

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** వైసిపి పాలనతో రాష్ట్రంలో ఒకతరం వెనుకబడిందని నియోజకవర్గం టిడిపి అధ్యక్షులు అందరికి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులిపర్తి నాని సతీమణి, తెలుగు మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి అన్నారు. రామచంద్రాపురం మండలం, కొత్తకండ్రిగ పంచాయితి యాగప్ప రెడ్డి కండ్రిగ గ్రామంలో గురువారం సునందా రెడ్డి "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" మరియు "బాబు ష్యరీరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమాలను చేపట్టారు. గ్రామానికి చేరుకున్న సుధా రెడ్డికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు అపూర్వ స్వాగతం పలికారు..అడుగడుగునా ప్రజలు పులివర్తి సుధా రెడ్డి కి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి జేజేలు పలికారు. పులివర్తి సుధా రెడ్డి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు సేకరిస్తూ. భరోసా కల్పిస్తూ.ముందుకు సాగారు. సైకో పాలన రాష్ట్రంలోని ఏ సామాజిక వర్గాన్ని వదిలిపెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల వారు ఎన్నో సమస్యలకు గురవుతున్నారని రక్షణ కరువై భయాందోళనలకు గురవుతున్నారని వివరించారు. ఆఖరికి మహిళలు కూడబెట్టుకున్న పొదుపు సొమ్మలను కూడ ఈ పభ్రుత్వం దిగమింగిందని విమర్శించారు. అభివృద్ధి పూర్తిగా లోపించిందని గోరంతను కొండంత లుగా ఈ పాలకులు చెప్పుకుంటున్నారని ఎద్దవ చేసారు. యువత భవిష్యత్తును అనాలోచిత చర్యలతో అంధకారంలోకి నెట్టిందన్నారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో నడవాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. ప్రశాంతమైన చంద్రగిరి నియోజకవర్గం లో దొంగ వోట్లను సృష్టించి ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. 2024 ఎన్నికలలో అన్ని వర్గాల వారు కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, మహిళలు యువత పాల్గొన్నారు.





ప్రజాప్రశ్న శుక్రవారం 24 నవంబర్ 2023

# వైసీపీ నేత ఇంటి ముందు మృతదేహంతో నిరసన



- స్వర్ణముఖి నది ఇసుక రీచ్ గుంతలో పడి మృతి చెందిన మస్తానయ్య
- మృతికి కారణం వైసీపీ నేత అక్రమంగా యంత్రాలతో తీసిన గుంతలే కారణమంటూ బంధువుల ఆవేదన
- కోట మండలం గూడలి గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించిన ఎస్ఐ పుల్లారావు
- కోట మండలంలో దారుణం
- కోట మండలం గూడలి స్వర్ణముఖి నది ఇసుక రీచ్ గుంతలో పడి మస్తానయ్య మృతి

- కేశవరెడ్డి ఇంటి ముందు మృతదేహంతో నిరసన
- మస్తాన్ మృతికి అక్రమంగా యంత్రాలతో తీసిన గుంతలే కారణమంటూ బంధువుల ఆవేదన
- పోలీసుల రంగంలోకి దిగి కోట ప్రభుత్వ హాస్పిటల్ మాచురికి బాడీ తరలింపు

**కోట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా కోట మండలం గూడలి పంచాయతీ దక్షిణ పొలం ప్రాంతానికి చెందిన మస్తానయ్య రోజు మాదిరిగానే స్వర్ణముఖి నదిలో ఎడ్ల బండితో ఇసుక తీసుకువెళ్లేందుకు వచ్చాడు అయితే ఇసుక తీసుకునే క్రమంలో అక్కడ ఉన్న గుంతను అతను గమనించలేదు . ప్రమాదవశాత్తు మస్తానయ్య జారి గుంతలో పడి ఊపిరాడక మృతి చెందాడు . గమనించిన స్థానికులు అతనిని గుంటలో నుండి వెలికి తీసి చూసే సమయానికి మృతి చెందాడు . దీంతో ఆగ్రహించిన మస్తానయ్య బంధువులు గుంతలు ఏర్పడడానికి కారణం గూడలి గ్రామానికి చెందిన కేశవరెడ్డి యంత్రాలు సాయంతో అక్రమంగా ఇసుక ఎత్తుకుపోవడం వలన ఏర్పడిన గుంతలు అని భావించి మస్తానయ్య మృతదేహాన్ని తీసుకువెళ్లి కేశవరెడ్డి నివాసం వద్ద ఉంచి నిరసన వ్యక్తం చేశారు . కేశవరెడ్డి అక్రమంగా ఇసుక గుంతను తీయడం కారణంగా మస్తానయ్య మృతి చెందాడని మస్తానయ్య బంధువులు ఆరోపించారు పోలీసులు రంగంలో దిగి కోట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురికి బాడీని తరలించారు.





# వైసీపీని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధం : పాశం







*వచ్చే అసెంబ్లీఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మేనిఫెస్టో కరపత్రాలను ఆయన ప్రజలకు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ సర్కార్లో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందన్నారు. తిరిగి జగన్మోహన్ రెడ్డికి పట్టం కడితే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉండదన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తెలుగుదేశం జనసేన పార్టీ రూపొందించిన ఉమ్మడి మేనిఫెస్టో లో పొందుపరిచిన సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్.*

**చిట్టమూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వైసీపీ పార్టీని రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనకు ప్రజలే బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని కరపత్రాలను పంపిణీ చేశారు.బాబు షూరిటీ – భవిషత్ కి గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగాచిట్టమూరు మండలం – గుణపాడు గ్రామం లో మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో.స్థానిక నాయకులు కె.మోహన్ రెడ్డి మరియు గణపతి, ముసులూరు రమేష్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగాఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను,బాండ్ లను అందించి ప్రచారం చేసి,స్థానికులతో కలసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి,రేపు టిడిపి – జనసేన ఉమ్మడి అధికార ప్రభుత్వంలో బాబు చేయబోయే అభివృద్ధి – సంక్షేమాల గురించి వారికి వివారించారు.మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూవైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పవన్కళ్యాణ్, చంద్రబాబు ప్రజా పక్షాన నిలబడి పోరాటం చేస్తున్నారన్నారు. ప్రజలు భవిష్యత్తు కోసం, రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు తమ రెండు పార్టీలు ఉమ్మడి కార్యచరణతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ అరాచక, విధ్వంసక, అవినీతి పాలనను రానున్న ఎన్నికల్లో తరిమేసేందుకు ప్రజలు ప్రతి ఒక్కరూ సిద్ధంగాఉన్నారని, వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింద న్నారు. చంద్రబాబు సారధ్యంలో తెలుగుదేశం జనసేన పార్టీ ప్రభుత్వం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.



ప్రజాప్రశ్న

శుక్రవారం 24 నవంబర్ 2023

# నిష్కళంక ప్రజాసేవకుడు.. రాజనేని శ్రీనివాసులు నాయుడు









***చిల్లకూరు మండలం, చేడీమాల గ్రామానికి చెందిన రాజనేని శ్రీనివాసులు నాయుడు మధ్యతరగతి కుటుంబం లో పుట్టి ఉన్నత చదువులు చదివిన రాజనేని శ్రీనివాసులు నాయుడు హైదరాబాద్ లో చార్టర్ అకౌంట్ (సిఏ)గా పనిచేస్తున్న శ్రీనివాసులు నాయుడు.ప్రజలకు సేవా చేయాలనీ సంకల్పించిన శ్రీనివాసులు నాయుడు.తాత రాజనేని రామనాయుడు పై ఉన్న ప్రేమతో..ట్రస్ట్ ఏర్పాటు. 2016లో రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు.7సంవత్సరాలు పూర్తి చేసుకొన్న రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్. 7ఏళ్లలో ట్రస్ట్ ద్వారా కోట్లాది రూపాయలు తో సేవా కార్యక్రమాలు.ఆపదలో ఉన్న వారికీ ఆపద్బాంధవుడు శ్రీనివాసులు నాయుడు. వితంతు మహిళలకు పింఛన్ లు ఇచ్చి ఆదుకొంటున్న శ్రీనివాసులు నాయుడు. పాఠశాల్లో, హాస్పటల్ ల్లో గోరుముద్ద తో ఆకలి తీర్చుతున్న శ్రీనివాసులు నాయుడు. అనారోగ్య బాధితులకు అండగా.గర్భిణీ స్త్రీ లకు పౌష్టిక ఆహారం అందిస్తూ. పేద విద్యార్థులు చేయూత. గురుకులాలలు, హాస్టళ్ళు, పాఠశాలలు, హాస్పటల్స్ కు ఫ్యాన్లు వితరణ, మౌలిక సదుపాయాలు ఏర్పాటు క్రీడాకారులకు ప్రోత్సాహం.ప్రమాదాలల్లో గాయపడ్డ వారికీ ఆర్థిక సహాయం.చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సంక్రాతి సంబరాలు తుఫాన్లు, వరదలకు ట్రస్ట్ ద్వారా సాయం క్యాన్సర్ బాధితులకు ఆర్థిక సాయం దివ్యంగులకు ట్రైసైకిల్, స్కూటర్ లు అందజేత పేదలకు వస్త్రాలు, దుప్పట్లు పంపిణి. ప్రజలు ఎక్కడ సమస్యల్లో ఉంటే అక్కడ ట్రస్ట్ సేవలు చారిటబుల్ ట్రస్ట్ ఇప్పటి వరకు వేల సంఖ్యలో కార్యక్రమాలు పేద ప్రజలు పాలిట దేవుడు గా రాజనేని శ్రీనివాసులు నాయుడు.మానవతే పునాది.. సేవే పరమావధిగా శ్రీనివాసులు నాయుడు.ప్రజా సేవే పరమావధి గా తలచి ప్రజా సేవలో తరిస్తున్న రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ నేడు రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ 7వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్బంగా రాజనేని శ్రీనివాసులు నాయుడు చేసిన చేస్తున్న సేవల పై ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ.ట్రస్ట్ సేవల పై ప్రత్యేక కధనం.ప్రార్థించే పెదవుల కన్న.. సాయం అందించే చేతులు మిన్న అనటమే కాదు. ఆచరించి సమాజానికే ఆదర్శంగా నిలిచారు రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, (హైదరాబాద్ లోని చార్టర్ అకౌంట్(సిఏ)గా విధులు నిర్వహిస్తున్న రాజనేని శ్రీనివాసులు నాయుడు . ఆయన స్ఫూర్తితోఎందరోమహానుభావులు తమ సేవా నిరతిని చాటుకున్నారు. మరెందరో అనేక విధాలుగా సేవ పేరుతో సంస్థలు ప్రారంభించి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. మరికొందరు తమ స్వార్థం కోసం సంస్థలు స్థాపించి లక్ష్యం నెరవేరిన తర్వాత సేవకు స్వస్తి పలుకడం చారిత్రికంగా నిరూపణ అయిన సత్యం. రక రకాల పేర్లతో అనేక సేవాసంస్థలు ప్రారంభం కావడం.. విస్తృత ప్రచారం పొందటం ఆ తర్వాత జనంమీద పడి చందాల పేరుతో వసూళ్లు ప్రారంభించి పబ్బం గడుపుకునే సంస్థలు అనేకం. అలాంటి కొన్ని సంస్థలకు భిన్నంగా ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో ప్రారంభమైన సంస్థలు కూడా లేకపోలేదు. సామాజిక సేవే కొలబద్దంగా .. మానవీయ ఉపకారమే మార్గంగాలబ్దిదారులఆనందమేప్రతిఫలంగా ..ఆవిర్భవించిందే రాజనేని చారిటబుల్ ట్రస్ట్***

**చిల్లకూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం లోని చేడీమాల గ్రామానికి చెందిన రాజనేనీ పిచ్చయ్య నాయుడు-నిలవతిమ్మ దంపతులకు ఇద్దరూ కుమారులు వారిలో మొదటి సంతానం శ్రీనివాసులు నాయుడు చిన్న తనంలో కాలుకి పోలియో రావడం తో కొంచెం నడిచేందుకు ఇబ్బంది పడేవారు కానీ చిన్నతనం నుండి తల్లితండ్రుల ప్రోత్సాహం తో ఉన్నత చదువులు చదివి హైదరాబాద్ లో సొంతం గా చార్టర్ అకౌంట్(%జూ%) కార్యాలయం స్థాపించి విధులు నిర్వహిస్తున్నారు. ఆ తరువాత శిరీష్ అను ఆమె ను వివాహం చేసుకొని అన్యోన్య దంపతులు అయ్యారు. పుట్టిన ఊరు కోసం ఎదో చేయాలనీ, సమాజానికి మంచి చేయాలనీ తపనతో శ్రీనివాసులు నాయుడు తాత పేరు మింద 2016లో రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి 7ఏళ్లలో కోట్లాది రూపాయలతో వేలాదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి సువర్ణ అక్షరాలతో చరిత్రలో చారిటబుల్ ట్రస్ట్ పేరు నిలిచిపోయాలా చేశారు. మప్రతీనీరుపేద కుటుంబానికి, ప్రతీ వితంతు, వృద్దులకు, వికలాంగులకు,పేద విద్యార్థులకు, క్యాన్సర్ బాధితులకు, ప్రమాదాలల్లో లిగాయపడ్డ వారికీ, గుండె సమస్యలు, కిడ్నీ బాధితులకు ఇలా ఎంతోమందికి ఆర్థిక సహాయం అందించిస్తూ.. ప్రాణ ప్రాయంలో ఉన్న వారికి ప్రాణం పోసిన గొప్ప సేవకుడు రాజనేని శ్రీనివాసులు నాయుడు.ఒక్క చేడీ మాల గ్రామానికి కాకుండా మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు విస్తృత పరచి ఆపదలో ఉన్న వారికి మేము ఉన్నాం అంటూ వారికి తోడుగా, ఆర్థిక చేయూత, నిత్య అవసర సరుకులు, ప్రమాదం లో ఉన్నవారికి, వృద్ధులకు, పేద విద్యార్థులకు, గోరు ముద్ద తో పేద విద్యార్థులు, ఆసుపత్రి లో రోగుల ఆకలి తీర్చుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల చేయూత ను అందిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఒకవైపు మాధవ సేవ, మరొక వైపు మానవ సేవా కార్యక్రమాలు నిర్వహించడం శ్రీనివాసులు నాయుడుకె సాధ్యం అయ్యింది.శ్రీనివాసులు నాయుడు హైదరాబాద్ లో ఉన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏ ఒక్క రోజు కుడా సేవా కార్యక్రమాలు ఆగవు, షోషల్ మీడియా, పత్రికల్లో, టివి లల్లో వచ్చే సమస్యలు పై స్పందించి ఆయా ప్రాంతాలకు వెళ్లి ఆర్థిక సహాయం అందిచడం విశేషం, గతం లో తమిళనాడు, కేరళ, వైజాగ్ ప్రాంతాల్లో సంబవించిన తుఫాన్ లు, వరదల్లో నష్ట పోయిన ప్రజల కోసం బియ్యం, నిత్యావసర సరుకులనులారీల ద్వారా తీసుకెళ్లి ఆయా ప్రాంతాలకు వెళ్లి బాధితులకు అందించిన ఘనత, కోవిడ్ లాంటి విపత్కర పరిస్థిల్లో ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అందించి ప్రజలకు అండగా నిలిచారు. పనిచేసుకోలేని నిరుపేద వితంతువు, వృద్దులకు, వికలాంగుల కు పింఛన్ లు ట్రస్ట్ ద్వారా అందిచడం గొప్ప విషయం. వికలాంగులకు ట్రై సైకిల్ లు, బైక్ లు అందించడం, పాఠశాల్లాకు హాస్పటల్ల కు ఫ్యానులు, మౌలికసదుపాయాలు ఏర్పాటు చేయడం పేద విద్యార్థులకు చదువులకు ఆర్థికసాయంఅందిచడం,విద్యార్థులుకు విద్య సామాగ్రినీ అందిచడం, చలివెంద్రాలు, గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు, రక్తదాన శిబిరాలు ఇలా ఎన్నో మహత్తర కార్యక్రమాలు చేపట్టిన ప్రజల్లో దేవుడు అయ్యారు రాజనేనీ శ్రీనివాసులు నాయుడు.రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు ట్రస్ట్ కమిటీ ఏర్పాటు చేసి గ్రామాల్లో కిడ్నీ, గుండె, ప్రమాదల్లో గాయపడి మంచల్లో ఉండే వారికీ, వికలాంగులు, బ్రతకలేక ఇబ్బంది పడుతున్న అభాగ్యలకు, వైద్యం చేయించుకొలేని నీరుపేదలకు, పేద విద్యార్థులకు వారి ఉన్న ప్రాంతాలకు వెళ్లి ఆర్థిక సాయం అందించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి చరిత్ర సృష్టించారు. ఎటువంటి లాభపేక్ష లేకుండా సొంత నిధులతో నిస్వార్ధ సేవలు అందిచడం రాజనేని శ్రీనివాసులు నాయుడుకు మాత్రమే సాధ్యం అయ్యింది. ఇలాంటి వారు సమాజానికి కనిపించే దేవుళ్ళు.. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో శ్రీనివాసులు నాయుడు